జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం

బుధవారం | 10 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 4



## దీన్ దయాళ్ అంత్యోదయ మిషన్ ద్వారా తెలంగాణలో శిక్షణ పొందిన కృషి, బీమా, బ్యాంకు సఖ్యుల వివరాలేంటి

- దళిత, ఆదివాసీ మహిళలకు ఎలాంటి లబ్ధి చేకూరుస్తున్నారు
- ఈ ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ ల కార్యాచరణ తెలపండి
- లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- లిఖిత పూర్వక సమాధానమిచ్చిన కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



2 లో...



## పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి
- ప్రతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లు బాధ్యత వహించాలి
- చింతకాని, బోనకల్ మండలాల ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక పంచాయతీ ఎన్నికలను పూర్తి స్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్

మిగతా 2 లో...




## సజావుగా గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 – మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి మొదటి దశ ఎన్నికలు నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పి, సాధారణ, వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా, మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.రాష్ట్రంలో మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీల్లో సర్పంచులకు, 27,628 వార్డులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 37562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, 56,19,430 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనున్నట్లు అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి 12,960మంది,వార్డులకు 65,455 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల కమిషనర్ తెలిపారు.ఓటరు స్లిప్పు,కేవలం సమాచారం కోసమే, దీనిని గుర్తింపు పత్రంగా పరిగణించరని, ఓటు వేయడానికి ఓటరు జాబితాలో పేరు ఉండటం తప్పనిసరి అన్నారు.ఓటర్లు తమ గుర్తింపు కోసం ఎపిక్ కార్డు (ఓటరు ఐడి) లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించిన ఈ క్రింది 18 ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదో ఒక దానిని చూపించవచ్చని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు, బ్యాంక్/పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్ (ఫోటోతో), రేషన్ కార్డు (ఫోటోతో), పట్టాదారు పాస్‌బుక్,ఉపాధి హామీ జాబ్ కార్డు, దివ్యాంగుల ధృవీకరణ పత్రం (ఫోటోతో), పెన్షన్ పత్రాలు, మొదలగునవి

మిగతా 2 లో...

## పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

- సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు
- జిల్లా కలెక్టర్ తో కలిసి 3వ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక జిల్లాలో జరిగే మొదటి దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు సాధారణ ఎన్నికల పరిశీలకులు

మిగతా 2 లో...

## ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలి.....



- పోలీస్ కమిషనర్..

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతి యుత వాతావరణంలో జరిగేందుకు ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ మండలం ఎన్నికలలో సర్పంచ్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాన్ని రామ్ లీలా ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం

మిగతా 2 లో...

# సజావుగా గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

చూపించి, ఓటు వేయవచ్చని అన్నారు.పోలింగ్ ప్రారంభానికి ఒక గంట ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించబడవని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధించబడినట్లు తెలిపారు.పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి మద్యం అమ్మకాలు, పంపిణీ పై నిషేధం అములులో ఉంటుందన్నారు.పోలింగ్ ముగిసిన వెంటనే, పోలింగ్ కేంద్రాలలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఫలితాల ప్రకటన అనంతరం వెంటనే ఉప–సర్పంచ్ ఎన్నిక నిర్వహించబడుతుందని తెలిపారు.ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు.ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వంటి గంట వరకు పోలింగ్ 2 గంటల తర్వాత తదుపరి వెంటనే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఎన్నికల కమిషనర్ సూచించారు.సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు జరుగనున్న 7 మండలాలకు మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ చేసినట్లు తెలిపారు. శాంతియుత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామన్నారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ★, మెదటి దశలో జరుగనున్న 7 మండలాల్లో ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో 172 గ్రామ పంచాయతీ సర్పంచులకు, 1415 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు ఫోర్ టైర్ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రూటులో పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల సామగ్రి తరలింపుకు ఎస్కార్ట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ వీడియో సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిసిఓ గంగాధర్, ఆర్డిఓ వెంకటరమణ, డిపిఓ ఆశాలత, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి కె. శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి...)

ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు తెలిపారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల పరిశీలకులు,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఆన్లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ పంచాయతీ ఎన్నికలు నిర్వహించు 192 గ్రామ పంచాయతీలకు, 1740 వార్డులకు 1582 బృందాలను ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని తెలిపారు. 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మండలాల వారీగా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రం వద్ద ఒక రోజు ముందు నైట్ స్టే చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, సిపిఓ ఏ.శ్రీనివాస్,డివైఎస్ఓ టి. సునీల్ రెడ్డి,ఈ.డి.ఎం.దుర్గాప్రసాద్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాళ్ అంత్యోదయ మిషన్ ద్వారా తెలంగాణలో శిక్షణ పొందిన కృషి, బీమా, బ్యాంకు సభ్యుల వివరాలేంటి..?

- దళిత, ఆదివాసీ మహిళలకు ఎలాంటి లబ్ధి చేకూరుస్తున్నారు
- ఈ ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ ల కార్యాచరణ తెలపండి
- లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- లిఖిత పూర్వక సమాధానమిచ్చిన కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** స్థానిక మహిళల సాధికారత కోసం, ప్రధానంగా దళిత, ఆదివాసీల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం దీన్ దయాళ్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ డీఏవై ఎన్ఆర్ఎల్ఎం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఎంత మంది కృషి సఖీలు, బ్యాంక్, బీమా సఖిలకు శిక్షణ ఇచ్చారో తెలపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ గ్రామీణాభివృద్ధి,పంచాయతీ రాజ్ సంస్థ కార్యాచరణ ప్రణాళిక ఏమిటని ప్రశ్నించారు. దీనికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.తెలంగాణలో 9,778 మంది మహిళలకు శిక్షణ దేశవ్యాప్తంగా కృషి సఖిలు 1,87,745 మంది ఉన్నారని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.పశు,బ్యాంక్, బీమా సఖిలు,బ్యాంకింగ్ కరస్పాండెంట్ సఖిలు మొత్తంగా 6,27,984 మంది ఉండగా తెలంగాణలో 9,778 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారని పేర్కొన్నారు. దళిత, గిరిజన, ఆదివాసీలు ఇలా దీన్ దయాళ్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ డీఏవై– ఎన్ఆర్ఎల్ఎం ద్వారా దళిత, గిరిజన, ఆదివాసీ మహిళలు సంఘాలుగా ఏర్పడి ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకెళుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు.ఇందులో దళిత మహిళలు దేశవ్యాప్తంగా 21 కోట్ల మంది ఉండగా.. తెలంగాణ రాష్ట్రంలో 8,24,432 మంది, త్రిష వ్యాప్తంగా ఆదివాసీ మహిళలు సంఘాల్లో సభ్యులుగా 12 కోట్ల మంది ఉన్నారని ఇందులో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి 4,97,303 మంది ఉన్నారని తెలిపారు. స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రేన్యూర్ షిప్ ప్రోగ్రాం ఎస్వీఈపీ ద్వారా 18,959 బ్లాక్ లతో సూక్ష్మ సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఎన్ఐఆర్ డీపీఆర్ ప్రణాళికతో ముందుకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ ఎన్ఐఆర్ డీపీఆర్ ద్వారా 2025–26 ఆర్థిక సంవత్సరంలో గత నవంబర్ వరకు 914 శిక్షణ, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు నిర్వహించినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.ప్రత్యేక ప్రణాళికతో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ముందుకెళ్తున్నట్లు వివరించారు.

## పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

అనుదీప్ దురిశెట్టి అన్నారు.డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా చింతకాని, బోనకల్ మండలాలలో జిల్లా కలెక్టర్ మంగళవారం పర్యటించి, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేశారు. చింతకాని లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం,బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్,బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునే విధంగా వాహనాల ఏర్పాటుకు రూట్ ఆఫీసర్లు భాద్యత వహించాలని తెలియజేస్తూ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.అనంతరం నాగులవంచ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్పంచ్, వార్డు మెంబర్ ల పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఓటర్లకు కల్పించే మౌళిక సదుపాయాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్,ఓట్స్ కౌంటింగ్,సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం, తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని తెలిపారు.డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన సదుపాయాలు భోజనం,



పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందు రోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా రూట్ ఆఫీసర్లు చూడాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశంగా గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిటర్నింగ్ అధికారులు నవీన్ బాబు, కె.విజయభాస్కరరెడ్డి, చింతకాని తహశీల్దార్, బోనకల్ తహశీల్దార్ పద్మ, ఎంపిడిఓలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలి..

(మొదటి పేజీ తరువాయి...)

ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెక్షన్ 163 BNSS యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీ తిరుపతి రెడ్డి, ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, తాసిల్దార్ రామ్ ప్రసాద్, ఎంపిడివో రవికుమార్, శ్రీనివాస్ రావు, సిఐ రాజు, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

- వైరా ఇంచార్జ్ ఐపీఎస్ వసుంధర యాదవ్





**మధిర ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కల్లూరు ఐపీఎస్ వసుంధర యాదవ్ కోరారు. మంగళవారం మధిర మండలం దెందుకూరు గ్రామంలో మధిర రూరల్ సిఐ మధు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఓటు హక్కు చాలా విలువైనదని ప్రలోభాలకు ఒత్తిడిలకు లోను కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నిబంధన మేరకు ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారాల నిర్వహించుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనల మేరకు రూ.50 వేల కు మించి నగదు ను వెంట తీసుకురాకూడదని, ప్రచార సందర్భంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు వ్యక్తిగత విమర్శలు అభ్యర్థులు చేయరాదని అన్నారు. పోలింగ్ సమయంలో పోలింగ్ బూత్ ప్రాంతాలలో ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదని సూచించారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం ఓట్ల లెక్కింపును నిర్వహించి ఫలితాలను ప్రకటించిన తర్వాత గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. శాంతియుత వాతావరణాన్ని అమలు చేస్తూ ఎన్నికలు విజయవంతం అయ్యేలా రాజకీయ పక్షాలు పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యవహరించాలని ఇందుకోసం అధికారులు పోలీసు యంత్రాంగం చేపడుతున్న చర్యలకు అందరూ సహకరించాలని ఐపీఎస్ కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సైలక్ష్మీ బార్గవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

- ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా టి.ఎస్.చక్రవర్తి







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి.డబ్ల్యూ.జే.ఎఫ్) ఖమ్మం జిల్లా అడ్‌హాక్ కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అధికారికంగా ప్రకటించారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని కోణార్క్ హోటల్‌లో నిర్వహించిన ఫెడరేషన్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, సీనియర్ జర్నలిస్ట్ ఎం.డి. సాదిక్ పాషా తదితరుల సమక్షంలో కమిటీ ఎన్నిక కాగా, మంగళ వారం ఈ కమిటీని ప్రకటించారు.ఖమ్మం జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్‌గా టి.సంతోష్ చక్రవర్తి,కో కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్,నానబాల రామకృష్ణ,వందనపు సామ్రాట్ లను నియమించినట్లు తెలిపారు.ఈ కమిటీ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో కన్వీనర్లు వల్లాల జగన్,జి.వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.గోపాల్,పాల్వాయి జానయ్య,సీనియర్ జర్నలిస్ట్ సాదిక్ పాషా సహకారంతో జిల్లా స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తుందని వెల్లడించారు.జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ,సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఏర్పడిందని మామిడి సోమయ్య తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ కార్మిక శాఖ గుర్తింపు పొందిన తొలి జర్నలిస్టుల ట్రేడ్ యూనియన్ కూడా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నేనని అని ఆయన గుర్తు చేశారు.ఫెడరేషన్ ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధ సంఘం కాదని, పూర్తిస్థాయి స్వతంత్రంగా జర్నలిస్టుల పక్షాన పనిచేసే స్వతంత్ర సంఘమని ఆయన స్పష్టం చేశారు. కొంతమంది కావాలని ఈ సంఘాన్ని పార్టీ సంఘం లేదా పత్రిక సంఘంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు ఎవ్వరూ నమ్మవద్దని ఆయన కోరారు. జర్నస్టుల సమస్యలపై ధైర్యంగా పోరాడే వేదికగా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నిలుస్తుందని తెలిపారు.ఖమ్మం జిల్లా ఫెడరేష న్‌లో ఇప్పటికే ఉన్న పాత సభ్యులతో పాటు, కొత్తగా చేరేందుకు ముందుకు వచ్చే ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను కూడా సభ్యులుగా చేర్చుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

# కొత్తతండా సర్పంచ్ గా మంగీలాల్ ఏకగ్రీవం



**కారేపల్లి,డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి ధరావత్ మంగీలాల్ ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ వ్యాప్తంగా 1340 ఓట్లు ఉండగా బీఆర్ఎస్ పార్టీ నుండి మంగీలాల్ నామినేషన్ దాఖలు చేయగా ఇతరులు ఎవరు నామినేషన్లు వేయలేదు. దీంతో సర్పంచుగా ధరావత్ మంగీలాల్ ఏకగ్రీవం అనివార్యమైంది.ఉమ్మడి మాదారం గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు 2014లో ధరావత్ మంగీలాల్ సర్పంచ్ గా ఎన్నికయ్యారు.అదేవిధంగా అదే కుటుంబం నుండి అతని సోదరుడి భార్య ధరావత్ అచ్చమ్మ గత ఎన్నికల్లో ఎంపీటీసీగా గెలుపొందింది. ప్రస్తుతం ధరావత్ మంగీలాల్ కారేపల్లి సొసైటీ ఉపాధ్యక్షుడిగా పదవిలో ఉన్నారు.ధరావత్ మంగీలాల్ ఆ పరిసర ప్రాంత ప్రజలకు సుపరిచితుడు కావడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.కాబట్టి మంగీలాల్ మరోసారి సర్పంచ్ గా అయ్యేందుకు గ్రామపంచాయతీ ప్రజలంతా ఒక్కటై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కొత్త తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవమైన ధరావత్ మంగీలాల్ మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో గ్రామ పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. మొత్తం 8 వార్డులు అభ్యర్థులు కూడా ఏకగ్రీవమేనని వారి వివరాలతో పాటు ఉప సర్పంచ్ ను బుధవారం గ్రామ పంచాయితీ ప్రజలతో కలిసి ప్రకటిస్తామని వెల్లడించారు.

# ప్రతి నెల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

- డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ వేణు మాధవ్



**మధిర ప్రజా జ్యోతి** మధిర ప్రభత్వం హాస్పిటల్ ల్లో మంగళవారం ఉదయం పీహెచ్ సీ బనిగండ్ల పాడు, పీహెచ్ సీ దెందుకు రు పీహెచ్ సీ మాటూరు పేట వింగ్ తరుపున ఏర్పాటు చేసిన పురుషులు కు ఏర్పాటు చేసిన వేశాక్టమీ (మగ వారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ )ఆపరేషన్ క్యాంపు ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామ రావు ఆదేశాలు మేరకు జిల్లా ఎయిడ్స్ మరియు లెప్రసీ నివారణ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ వేణు మాదవ్ఈ క్యాంపు ను సందర్శించి వైద్య లు కు పారా మెడికల్ సిబ్బందికీ పలుచూచ నలు ఇచ్చారు.ఇక నుండి ప్రతినెల మధిర గవర్నమెంట్ హాస్పిటల్ ల్లో మగ వారికీ వేశాక్టమి మరియు అడా వారికి ట్యూబెక్టామీ ఆపరేషన్ లు నిర్వహించడం జరుగుతుంది అని డాక్టర్ వేణు మాధవ్ తెలియ పరిచ్చినారు అదే విధంగా మధిర పి పి యూనిట్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున నిర్వహిస్తూ న్నా ఎన్ సి డీ క్లినిక్ మరియు జనరల్ ఓపి గురించి పి పి యూనిట్ వైద్య లు డాక్టర్ రామ్మోహన్ నాయక్ మరియు పీహెచ్ సీ దెందుకురు వైద్య లు డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్ లను అడిగి తెలుసు కున్నారు అదే విధంగా ప్రభుత్వ హాస్పిటల్ మధిర జెనరల్ ఓపి వైద్య సేవలు గురించి ఆర్ ఎమ్ ఓ సంపత్ కుమార్ మరియు సీనియర్ వైద్య లు డాక్టర్ అనిల్ కుమార్ కనక పుడి నీ అడిగి వివరాలు తెలుసు కున్నారు ఈ ప్రత్యేక వేశాక్టమి కుటుంబ ని యంత్రణ ఆపరేషన్ క్యాంపు నందు సర్జెన్ సంపత్ కుమార్ పీహెచ్ సీ దెందుకూరు పరిధి లొ ఒకరు కూ కుటుంబ నియంత్రణ శ స్రచికిత్స ఆపరేషన్ నిర్వహించడం జరిగింది అని వివరించారు.అదే విధంగా ప్రతి నెల కేసులు ను బట్టి ఆపరేషన్ క్యాంపు ఏర్పాటు చేయటం జరుగుతుంది అని డాక్టర్ వేణు మాధవ్ తెలియపరచి నారు ఈ కార్యక్రమం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు, డిప్యూటీ కార్యలయం సిబ్బంది హెచ్ఈఓ వెంకటరెడ్డికమ్యూనిటీ హెల్త్ అధికారిని రాజేశ్వరి మరియు జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా ప్రారంభమైన రెండు రోజుల హ్యాకథాన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** రేపటి సమస్యలకు నేడే పరిష్కారం కనుగొనడం హ్యాకథాన్ లక్ష్యం అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన రెండు రోజుల అంతర్గత హ్యాకథాన్ కు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ఆరంభించారు. హాజరైన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఆలోచనలను కోడ్ రూపంలోకి మార్చడంలో హ్యాకథాన్ ఉపయోగపడుతుందని తెలిపారు.మొదటి సంవత్సరంలోనే విద్యార్థులు ఐడియాథాన్, హ్యాకథాన్ వంటి పోటీలలో చురుకుగా పాల్గొనడం హర్షించదగ్గ విషయమని అభిప్రాయపడ్డారు.కళాశాలలోని ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెల్ ద్వారా లాంచ్ ప్యాడ్ 1.0 పేరుతో నిర్వహించిన హ్యాకథాన్లో 35 బృందాలు పాల్గొనగా, విజేతలకు రానున్న రోజులలో నిర్వహించబోయే జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశాలను అందిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ కె.శ్రీచైతన్య మాట్లాడుతూ విద్యార్థులలోని ఆలోచనలకు పూర్తి రూపాన్ని అందించి, ఆచరణలోకి తీసుకురావడం హ్యాకథాన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులలోని సృజనాత్మకత ఆలోచింపజేసే రీతిగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.విద్యతో పాటు ఆధునిక సాంకేతిక రంగాలలో జరుగుతున్న మార్పులను అలవర్చుకొని ఇటువంటి వినూత్న పోటీల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న నూతన ఆవిష్కరణలను వెలికి తీయగలమని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. అటానమస్, న్యాక్ ఏ+ హోదా తమ భాధ్యతను మరింతగా పెంచాయని, అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయి ఐడియాథాన్ నిర్వహించామని గుర్తు చేసారు. హ్యాకథాన్ రెండవ రోజున విజేతలను ప్రకటించి బహుమతులను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెల్ ఇంచార్జ్ డా మురళీ మోహన్,పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి.శివ ప్రసాద్, విభాగాధిపతులు డా అమిత్ బింధాజ్, డా చరణ్ సింగ్,డా సుప్రియ, డా స్ఫూర్తి, డా పద్మావతి, డా పి. రామకృష్ణ,యస్. నాగమణి, డా జి. ప్రభాకర్,టి.పి.ఒ. యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో ఆరు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం








**కారేపల్లి,డిసెంబర్ 9, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలంలో ఆరు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కానున్నాయి.మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీలు ఉండగా కారేపల్లి జనరల్,అప్పాయి గూడెం ఎస్సీ జనరల్,మిగతా 39 గ్రామ పంచాయతీలు ఎస్టి రిజర్వుడ్ కలిగి ఉన్నాయి. కాగా మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ కాగా వీటిల్లో కొత్తతండా,కొత్త కమలాపురం,టేకులగూడెం,గిద్దెవారిగూడెం,బోటితండా,వెంకట్యా తండా గ్రామపంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులకు ఒక్కొక్క నామినేషన్, గేటు కారేపల్లి గ్రామపంచాయతీలో 8 వార్డులు ఉండగా 8 వార్డులకు ఒక్కొక్క నామినేషన్ ఉండటంతో 8 వార్డులు ఏకగ్రీవమైనట్టుగా,ఆరు గ్రామపంచాయతీలలో ఏకగ్రీవం అనివార్యమైంది.అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను ఎన్నికల అధికారులు సర్పంచ్ అభ్యర్థులకు అందజేయాల్సి ఉంది.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాస రావు,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీతోనే ఉంటాము

- నంద్రు జనార్దన్ రావు అండ్ ఫ్యామిలీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానాన్ని వ్యక్తపరచిన ఫ్యామిలీ నంద్రు జ నార్దన్ రావు అండ్ ఫ్యామిలీ నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే నిరంతరం కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటాం ఇప్పుడైనా ఎప్పుడైనా ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీ తోనే ఉంటామని చావైనా బ్రతుకైనా కాంగ్రెస్ పార్టీలోనే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టించి ఏ సమస్య అయినా ఎదుర్కొని నిలబడే ఫ్యామిలీ అని వారు గర్వంగా చెబుతున్నారు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ జై భట్టి విక్రమార్క జై జై రేవంత్ రెడ్డి జై సోనియాగాంధీ జై జై రాహుల్ గాంధీ అంటూ నినాదాలు చేస్తూ పలువురిని ఆశ్చర్యపరుస్తూ కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానాన్ని ప్రేమను తెలియజేశారు.

# మండలంలో ప్రారంభమైన ఎన్నికల కోలాహలం

- గుర్తులు కేటాయించడంతో ప్రచారంలో పోటీపడుతున్న నాయకులు








**వేంసూరు నవంబర్ 9 ప్రజాజ్యోతి :** మండలం లో అన్ని గ్రామపంచాయతీ అభ్యర్థులకు సర్పంచులకు వార్డు మెంబర్లకు గుర్తులు కేటాయించడం జరిగింది తమకు వచ్చి న గుర్తులతో ప్రచారంలో దూసుకుపోతున్నారు అభ్యర్థులు అందరు కూడా సోషల్ మీడియా ఉపయోగించుకొని ప్రచారంలో దూసుకుపోతున్నరు సర్పంచ్ అభ్యర్థులు మరియు వార్డు మెంబర్లు ఉంగరం కత్తెర గౌను గ్యాస్ పొయ్యి వంటి గుర్తులతో వారి ప్రచారంలో ముందున్నారు ఓటర్లు ఇబ్బంది పడకుండా పలు జాగ్రత్తలు పాటిస్తున్నారు వాళ్ల గుర్తు కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నారు ఓటర్ నాడిని పట్టుకోడానికి అభ్యర్థులు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు మొత్తానికి వాల్ పోస్టర్లు పాంప్లెట్లు కరపత్రాలు తో ఈరోజు నుంచి ప్రచారం కొనసాగుతున్నాయి ఇంకా తక్కువ రోజులే ఎన్నికలు ఉండటంతో అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు దూసుకుపోతున్నారు.




# కల్లూరు మండలంలో పోటీలో అత్యధిక సర్పంచ్ అభ్యర్థులు

- ఏకగ్రీవంగా సర్పంచులు నారాయణపురం, బత్తుల పల్లి తెలగారం గ్రామలు















**కల్లూరు డిసెంబర్ 09 ప్రజాజ్యోతి**
కల్లూరు మండలంలో రసవత్తరంగా రాజకీయాలు స్థానిక ఎన్నికల్లో డి అంటే డి అంటున్నా అభ్యర్థులు. కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థులుగా ఐదుగురు అభ్యర్థులు పోటీ చేయటం కల్లూరు మండలంలోని తొలిసారిగా చరిత్రను సృష్టిస్తుంది, సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అనుచరుడు కీసర మధుసూదన్ రెడ్డి పేరువంచ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అంకిరెడ్డి వెంకట్రెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కీసర మోహన్ రెడ్డి, కొండపల్లి వాసు, బిజెపి అభ్యర్థిగా మండవ వెంకటరామిరెడ్డి బరిలో ఉన్నారు. అదేవిధంగా కల్లూరు మండల పరిధిలోని రఘునాథ్ గూడెంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుక్క సుధారాణి, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుక్క వరలక్ష్మి, చంద్రుపట్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ అభిమాని ప్రియ శిష్యురాలు బండి వాణి, మరియు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని కాటమనేని విజయలక్ష్మి, మర్లపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండి వీరబాబు, టిఆర్ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా చిన్న కృష్ణయ్య రాచబంటి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా చిమ్మిరాల సురేష్, పాయపూరు గ్రామపంచాయతీలో తొలిసారిగా నలుగురు సర్పంచి అభ్యర్థులుగా పోటీ చేయటంతో గ్రామంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పాయపూర్ సర్పంచి అభ్యర్థిగా కోలేటి రవి, టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కోలేటి శ్రీనివాసరావు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కోటా లక్ష్మయ్య, మేకల గోపి సర్పంచి అభ్యర్థులుగా బరిలో ఉండగా పాయపూర్ గ్రామపంచాయతీలో 8 వార్డులలో నాలుగు ఏకగ్రీవం వార్డులు ఏకగ్రీవం కాగా మరొక నాలుగు వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎర్ర బోయినపల్లి గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా సత్తుపల్లి ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థి పోట్రు అర్జున్ రావు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మరియు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోట్రు శ్రీనివాసరావు ఒకే ఇంటి పేరట బరిలో దిగటం గ్రామపంచాయతీ ప్రజలలో చర్చనెలకొంది, చెన్నూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శిరసాని జమలయ్య, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జిలుగు శ్రీనివాసరావు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కోట వెంకటేశ్వరరావు, మరొక ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నారు. కల్లూరు మండలం లో రాజకీయాలలో పలు మార్పులు చోటు చేసుకునే గ్రామాలలో భాగంగా బత్తుల పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం కావడంతో గ్రామస్తులు హర్షణ వ్యక్తం చేశారు. కల్లూరు మండలం లోని అదే విధంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నారాయణపురం గ్రామం లో సర్పంచి అభ్యర్థి ఏకగ్రీవం మరియు తెలగవరం అభ్యర్థి ఏకగ్రీవం అయ్యాయి.

# గుడేటి స్వాతిని అఖండ మెజారిటీతో గెలిపించండి

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఈనెల 11న జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గుడేటి స్వాతి ఫుట్బాల్ గుర్తుపై మీ అమూల్యమైన పవిత్రమైన ఓటు ముద్ర వేసి ఆమెను అఖండ మెజారిటీతో గెలిపించి ఎర్రిపాలెం అభివృద్ధిలో భాగస్వామ్యలు కండి తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఎర్రుపాలెం ఒక ముఖ్య భూమిక కావాలని ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు ప్రచారం చివరి రోజు మంగళవారం భారీ ర్యాలీతో గుడ్ నైట్ స్వాతి ప్రచార కార్యక్రమాన్ని ముగించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మొగిలి అప్పారావు యూత్ కాంగ్రెస్ నాయకులు మేజర్ల సాయి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబు యూత్ నాయకులు రాజీవ్ గాంధీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం భవిష్యత్తు కోసం వస్తున్న ఆశీర్వదించండి : నంద్రు అశ్విని





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి, మార్పు తీసుకురావడానికి నేను మీ ముందుకు వచ్చాను.విద్య యొక్క బలం కేవలం మాటలు చెప్పడానికి కాదు, సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి,ప్రభుత్వ పథకాలను పూర్తి అవగాహనతో గ్రామానికి తీసుకురావడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నా విద్యార్హత నాకు ఆ శక్తిని, జ్ఞానాన్ని ఇచ్చింది.మీ సేవలో నా నిబద్ధత స్వచ్ఛ రూపాయల ప్రతి వీధిని పరిశుభ్రం గా ఉంచడానికి, మెరుగైన పారిశుద్ధ్య వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కృషి చే స్తాను.మెరుగైన మౌలిక వసతులు రోడ్లు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వం టి కనీస వసతులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను.అవినీతి రహిత పాలన పారదర్శకతతో, నిష్పక్షపాతంగా అందరికీ న్యాయం జరిగే పాలన అందిస్తా ను.యువత మరియు మహిళా సాధికారత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి పెడతాను.చదువుకున్న మహిళా సర్పంచ్ అయితేనే, గ్రామానికి కొత్త దిశ, మెరుగైన పాలన అందిస్తానని ఉంగ రం గుర్తుపై మీ పవిత్రమైన ఓటు ము ద్ర వేసి గెలిపించగలరని ఎర్రుపాలెం సర్పంచ్ అభ్యర్థి నన్ను అశ్విని ఎర్రుపాలెం ప్రజలను వేడుకున్నారు.